పత్రికాప్రకటన కాకినాడ, నవంబర్ 5, 2018.

## గిరిజన రైతులందరికీ బోర్ బావులు మంజూరు చేయాలి.

—మీకోసం ప్రజావాణిలో కలక్టర్ కార్తికేయ మిశ్రా.

జిల్లాలోని రంపచోడవరం, ఎటపాక ఐటిడిఏ పరిధిలోని ఏజెన్సీ రైతులందరికీ యన్.టి.ఆర్. జలసిరి పథకం ద్వారా బోర్ బావులు మంజూరు చేయాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ కోర్టుహాలులో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ప్రజల నుండి 298 అర్జీలు, ఫిర్యాదులు రాగా వాటిని కలక్టరు కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేసారు. ఒకే అంశంపై పలుమార్లు వచ్చిన ఫిర్యాదును తక్షణం పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలక్టరు ఆదేశించారు. పరిష్కారం లేక పోతే దానికి గల కారణాలు తెలియజేస్తూ అర్జీదారలకు తెలియజేయాలని కలక్టరు ఆదేశించారు. మీకోసం కార్యక్రమంలో భూమి తగాదాలు, ఇళ్ల స్థలాలు కావాలని, పెన్షన్లు, ఇళ్లు, ఉద్యోగాలు, కుటుంభతగాదాలు, తదితర అంశాలపై అర్జీలు, ఫిర్యాదులు రాగా కలక్టరు, జాయింట్ కలక్టరు ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించి సంబంధిత నివేదికలు కలక్టరేట్ కు అందజేయాలన్నారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో మీకోసం ప్రజావాణిలో ఎటపాకకు చెందిన వరుటూరి బాలకృష్ణ మరో 9 మంది రైతులు తాము 2016, 2017 సంవత్సరాలలో బోర్ బావుల కోసం దరఖాస్తు చేసామని, దీని పై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవని కలక్టర్ దృష్టికి తెచ్చారు. దీని పై కలక్టర్ స్పందిస్తూ ఏజెన్సీ ఏరియా రైతుల నుండి బోర్ బావుల ఏర్పాటు పై వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి వారికి ఎన్టిఆర్ జలసిరి పథకం ద్వారా బోర్‌బావులు మంజూరు చేయాలని ఆదేశించారు. అదే విధంగా కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో కాకినాడలోని శ్యామ్‌ఇనిస్టిట్యూట్ ద్వారా పోలీసు నియామకాలపై శిక్షణకు అనుమతివ్వాలని ఆ సంస్థ నిర్వహకులు శ్యామ్ చేసిన విజ్ఞప్తి పై కలక్టర్ స్పందిస్తూ ఈ క్రీడా ప్రాంగణాన్ని ప్రస్తుతం వినియోగించుకుంటున్న వారికి ఇబ్బందులు లేకుండా ఉదయం 5.30 గంటలలోనే ఈ శిక్షణకు అనుమతివ్వాలని, దీనికి అవసరమైన రుసుము చెల్లించడంతో బాటు, ప్రాంగణంలో ఉన్న బాలికల వసతి గృహంలోని బాలికల సంరక్షణ కోసం ఒక వార్డెన్‌ను నియమించాలని సూచించారు.

**వికలాంగుల సదరమ్ ధృవ పత్రాల సమస్య పరిష్కారించాలిః**

సదరమ్ ఆన్‌లైన్ ద్వారా వికలాంగుల ధృవపత్రాల జారీ లో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి యమ్. మాణిక్యాలరావు కలక్టర్‌ను కోరారు. అదే విధంగా 2017 అక్టోబర్ నుండి సదరమ్ ధృవ పత్రాలు డిఆర్‌డిఏ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని మాణిక్యాలరావు తెలుపగా, ఈ సమస్య పరిష్కారానికి వికలాంగుల సంక్షేమ శాఖ కమీషనర్ దృష్టికి తేవాలని డిఆర్‌ఓకు కలక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో ఒక మహిళ తన భర్త హెచ్‌ఐవి ఎయిడ్స్‌తో మరణించాడని , తన ముగ్గురు పిల్లలకు సంరక్షణ కల్పించాలని, కలక్టర్‌ను కోరగా, 7 సంవత్సరాలు గల ఆమె కుమారునిని ఆనంద నిలయంలో చేర్పించి సంరక్షణ చేపట్టాలని, సాంఘిక సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఉన్న ఎస్‌సి , ఎస్‌టి బ్యాక్ లాగ్ ఖాళీల నియామకాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామంలో ప్రభుత్వం శ్మశాన వాటికను సర్వే నెం. 421/1లో 82 సెంట్ల భూమి మంజూరు చేసిందని, ఆ భూమి ఆక్రమణలకు గురైందని, సదరు ఆక్రమణను తొలగించాలని కలక్టరుకు కేశనకుర్రు దళిత ఐక్యవేదిక ఫిర్యాదు చేయగా, ఈ విషయమై కలక్టరు స్పందిస్తూ ఐ.పోలవరం తాహసిల్థారు, ఎంపిడిఓలను ఆక్రమణలు తొలగించుటకు వెంటనే చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు.

ఎటపాక మండలం బొట్లకుంట గ్రామంలో గిరిజనులైన కోర్స్ బొర్రయ్య, కోర్స్‌కన్నయ సర్వే నెం.42/2, 58/ఎ లో గల భూములను గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకొన్నారని తాహసిల్థారుకు విన్నవించామని కలక్టరుకు ఫిర్యాదు చేయగా గిరిజనుల భూముల ఆక్రమణలను వెంటనే తొలగించాలని, పిఓ ఐటిడిఏ చింతూరును ఆదేశించారు. వికలాంగులకు చేయూత నివ్వాలని ప్రభుత్వపథకాలు వారికి అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. శంఖవరం మండలం నెల్లిపూడికి చెందిన బాబురావు వికలాంగ, అంధుడనని, ఎస్.సి కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేయాలని కలక్టరుకు అర్జీని అందజేయగా కలక్టరు కార్తికేయ మిశ్రా స్పందిస్తూ నూరుశాతం రుణం మంజూరు చేయాలని ఎస్.సి కార్పొరేషన్ ఇడిని ఆదేశించారు.

మసకపల్లి గోదావరి నదిలో ర్యాంప్ వేసి ఇసుక తీసి లారీలు, ట్రాక్టర్లలో లోడింగ్ చేయుటకు అనుమతి ఇవ్వాలని కె.గంగవరం మండలం మసకపల్లికి చెందిన మల్లేశ్వరస్వామి లోకాస్ట్ ఫీల్డ్ లేబర్ సొసైటీ వారు జాయింట్ కలక్టరును కోరుతూ అర్జీని అందజేయగా కె.గంగవరం తహసిల్థార్ ను పరిశీలించి తగు చర్యలు చెపట్టాలని జెసి ఆదేశించారు. కె.గంగవరం మండలం కోట గ్రామానికి చెందిన కనకాల చంద్రావతి తన భర్త మరణించారని, ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో పాక వేసుకొని జీవిస్తున్నానని, గన్ని సత్యనారాయణ అనే వ్యక్తి పాక పడగొట్టి స్థలం ఆక్రమించి అమ్మకానికి బేరంపెడుతున్నాడని దయతో ఆదుకోవాలని జెసి కి ఫిర్యాదు చేయగా కె.గంగవరం తహసిల్థారును విచారణ చేసి తగు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )